**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

తాగుబోతుతోడ తంటాలు పడవచ్చు
తిరుగుబోతుతోడ తిరుగవచ్చు
చేతగాని వాని చేయూత బ్రతుకొచ్చు
అక్కుపక్షితోడ యంపశయ్యె

మీ
విజయప్రసాద్ నలమాసు
కవి, తెలుగు బోధకులు

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 106 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 14-7-2025 | పేజీలు -8 | వెలః రూ. 5.00






# బోనమెత్తిన లష్కర్

## ఉజ్జయినీ మహంకాళి దర్శనానికి భారీగా భక్తజనం

- సందడిగా ఆలయ పరిసర ప్రాంతాలు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రి పొన్నం దంపతుల తొలి బోనం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ప్రత్యేక పూజలు

/బేగంపేట-జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్): లష్కర్ బోనమెత్తింది. ఆదివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అందంగా ముస్తాబు చేశారు. సికింద్రాబాద్ ప్రజలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేశారు. మహంకాళి అమ్మవారి దర్శనం కోసం ప్రజలు ఉదయం నుంచే క్యూలైన్‌లలో బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. -మిగతా 2 లో

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు

# కన్నుమూత

## ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తి



- వైవిధ్య పాత్రలు, విలక్షణ నటనతో ప్రత్యేక గుర్తింపు
- కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట
- ఆదివారం తెల్లవారుజామున ఇంట్లోనే తుదిశ్వాస
- తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం: కేసీఆర్

హైదరాబాద్,జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోట మృతికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. 1942 జూలై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో జన్మించిన కోట శ్రీనివాసరావుకు చిన్నతనం నుంచి నటనపై మక్కువ. 1968లో రుక్మిణిని వివాహం చేసుకున్న ఆయనకు -మిగతా 2 లో



# శుభాన్షు శుక్లా నేడు తిరుగు ప్రయాణం

## తిరుగు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ పూర్తి

న్యూఢిల్లీ
దాదాపు 18 రోజులపాటు ఐఎస్ఎస్(అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)లో అత్యంత కీలకమైన పరిశోధనలు సాగించిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురి వ్యోమగాముల తిరుగు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. ఐఎస్ఎస్‌లో యాక్సి యం-4 మిషన్ అన్‌డాకింగ్ సోమవారం మధ్యాహ్నం 4.35 గంటలకు (భారత కాలమానం) చేపడుతున్నారు.యాక్సియం-4 మిషన్ భూమి మీదకు చేరుకోవటంలో చివరి తంతు 'స్లాష్ డౌన్' 15న మధ్యాహ్నం 3 గంటలకు -మిగతా 2 లో



# ఎమ్మెల్సీల జగడం


- తీన్మార్ మల్లన్న ఆఫీసుపై జాగృతి కార్యకర్తల దాడి
- గన్‌మెన్ కాల్పులు
- కవితనుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణ
- దాడులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరన్న మల్లన్న

ఉప్పల్ -జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసు (క్యూ న్యూస్)పై జాగృతి కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్సీ కవితను ద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆదివారం మేడ్చల్ జిల్లా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని బోడుప్పల్‌లోని ఆయన కార్యాలయం, సిబ్బందిపై జాగృతి కార్యకర్తలు దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. అడ్డుకోబో -మిగతా 2 లో

## 'నీలగిరి ఎక్స్ ప్రెస్ '

# కథనానికి స్పందన


- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి నగరం అంతటా రోడ్డు మరమ్మతులు
- రోడ్డు మరమ్మతులు నిర్వహించాల్సిన మొత్తం 7958 ప్రదేశాలు
- 440 ప్రదేశాల్లో గుంతలను బిటి మిశ్రమాన్ని ఉపయోగించి మరమ్మతులు పూర్తి
- రోడ్ల పనులు వారంలోగా పూర్తి చేస్తాం జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్






( నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్

హైదరాబాద్,జులై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ప్రజలను వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని "హైదరాబాద్ రోడ్ల నిర్మాణంలో జిహెచ్ఎంసి నిర్లక్ష్యం" అంటూ "నీలగిరి ఎక్స్ ప్రెస్" దినపత్రిక ఓ కథనం ప్రచురించింది దాని పై స్పందించిన జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి నగరం అంతటా రోడ్డు మరమ్మతులను -మిగతా 2 లో



# నీలగిరి ఎక్స్ ప్రెస్ ఎఫెక్ట్...
# రాష్ట్రవ్యాప్తంగా కల్లు డిపోలపై దాడులు




(నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్

- శాంపిళ్లను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు
- కల్లులో కల్తీ జరిగిందని నిర్ధారణ
- కొన్ని కల్లు కంపౌండ్లు సీజ్ నిర్వాహకుల అరెస్ట్
- ఈ చర్యలు తాత్కాలికమేనా..? ముందు కూడా కొనసాగుతాయా..?

హైదరాబాద్,జులై 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్) కూకట్ పల్లి లో కల్తీ కల్లు సృష్టించిన విషాదం నేపథ్యంలో నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక " నగరం లో 95 శాతం కల్తీ కల్లే" అంటూ ఓ కథనం రాసుకొన్చింది దాని పై వివరణ -మిగతా 2 లో

# ఎమ్మెల్సీల జగడం

(మొదటి తరువాయి)

యిన గన్‌మెన్‌ల పైనా దాడికి పాల్పడ్డారు. దాంతో మల్లన్నను కాపాడాలని గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్లు కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఆఫీసులో గ్లాస్ ఫర్నిచర్ పెచ్చులు గుచ్చుకుని ఇరువర్గాలకు గాయాలు కావడంతో ఆఫీసు మొత్తం రక్తంతో నిండిపోయింది. సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

**నా మీద హత్యాయత్నం చేస్తారా.. ఇక తేల్చుకుదాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. ఆఫీస్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ.. దాడులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడతాడనుకు ంటే.. భ్రమే అవుతుందని తెలిపారు. తన గన్‌మెన్ వద్ద ఉన్న తుపాకీ లాక్కొని మరీ సిబ్బందిపై దాడి చేశారని, తనతో సహా పలువురికి గాయాలయ్యాయని చెప్పారు. కల్వకుంట్ల కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి పాల్పడిందని ఆరోపించారు. ఇక ఊరుకోబోమని హెచ్చరించారు. తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'కంచం-మంచం' అనేది తెలంగాణలో ఊతపదమని, తాను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నానని తెలిపారు. తానేం తప్పు మాట్లాడానో ప్రజలు నిర్ణయిస్తారని, రౌడీల్లా దాడి చేయడమే కాకుండా.. ఎదురు కేసు పెట్టారన్నారు. తన రక్తం కండ్లజూశారని, ఆ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళ్తానన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించాలని కోరారు. ఈ దాడిపై ఇప్పటికే కంప్లైంట్ చేశామని, పోలీసులపై, వ్యవస్థపైనా నమ్మకముందని, న్యాయం జరుగుతుందనే నమ్ముతున్నామని తెలిపారు.

## శుభాన్షు శుక్లా నేడు తిరుగు ప్రయాణం

(మొదటి తరువాయి)

(భారత కాలమానం) ఉంటుంది' అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రస్తు తం ఐఎస్ఎస్‌లో 11మంది వ్యోమగాములు ఉన్నారు. ఏడుగురు భూమి మీదకు రావా ల్సి ఉంది. శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి పంపేందుకు ఇస్రో సుమారుగా రూ.550 కోట్లు ఖర్చు చేసింది. ఈ అనుభవంతో ఇస్రో 2027లో 'గగన్‌యాన్'ను చేపట్టబోతున్నది.

## 'నీలగిరి ఎక్స్ ప్రెస్ ' కథనానికి స్పందన

(మొదటి తరువాయి)

ప్రారంభించింది. రోడ్డు మరమ్మతులు నిర్వహించాల్సిన మొత్తం 7958 ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపింది. సెంట్రల్ మీడియన్లకు చేసే చిన్న మరమ్మతులతో పాటు, గుంతలను పూడ్చడం, క్యాచ్‌పిట్‌లకు మరమ్మతులు మరియు క్యాచ్‌పిట్ కవర్లను మార్చడం వంటి వివిధ స్వల్పకాలిక మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు పౌరసంఘం తెలిపింది. ఆదివారం నాటికి, మొత్తం 7958 గుంతలను గుర్తించారు 440 గుంతలను బిటి మిశ్రమాన్ని ఉపయోగించి మరమ్మతులు చేశారు. వాహనాలు తిరిగేలా చేయడం లక్ష్యంగా ఈ పనులు ఒక వారంలో పూర్తవుతాయని చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ మరమ్మతులు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించిన తర్వాత తెలిపారు.

ఐదు సంవత్సరాల పాటు ప్రైవేట్ ఏజెన్సీలకు రోడ్డు నిర్వహణను ఇచ్చిన సిఆర్ఎంపీ చాలావరకు విజయవంతమైంది, ఈ కాలంలో నగరంలోని 800 కిలోమీటర్లకు పైగా ప్రధాన రోడ్లను తిరిగి కార్పెట్ చేయడం జరిగింది. గుంతలు పూడ్చడం, రోడ్డు మీడియన్ మరియు ఫుట్‌పాత్ మరమ్మతులు వంటి సాధారణ నిర్వహణను కూడా ఏజెన్సీలు చేపట్టాయి.

రెండవ దశలో సిఆర్ఎంపి విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి, ఎందుకంటే వాటిలో ఎక్కువ రోడ్లు, ఎక్కువ నిధులు, తుఫాను నీటి కాలువల నిర్వహణ మరియు పారిశుధ్యం వంటి అదనపు భాగాలు ఉన్నాయి.

## నీలగిరి ఎక్స్ ప్రెస్ ఎఫెక్ట్...

### రాష్ట్రవ్యాప్తంగా కల్లు డిపోలపై దాడులు

(మొదటి తరువాయి)



కోరగా ఆబ్కారీ శాఖ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లు డిపోలపై దాడులు చేస్తున్నారు. శాంపిళ్లను సేకరిస్తూ ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపిస్తున్నారు. కల్లులో కల్తీ జరిగిందని నిర్ధారణ అయిన కల్లు కంపౌండ్లను సీజ్ చేస్తున్నారు. నిర్వాహకులను అరెస్ట్ చేస్తున్నారు. అయితే, ఈ చర్యలు తాత్కాలికమేనా? ఇక ముందు కూడా కొనసాగుతాయా? అన్నది ప్రశ్నగానే మిగిలింది. మహబూబ్ నగర్లో ఇలాగే కల్తీ కల్లు సేవించి కొంతమంది చనిపోయినపుడు ఓ నెలపాటు హడావిడి చేసిన ఎక్సైజ్ అధికారులు ఆ తరువాత గప్చుర్ అయిపోయారు. దీనికి కారణం కల్లు డిపోల నిర్వాహకుల నుంచి భారీ మొత్తాల్లో ఆమ్యామ్యాలు అందుతుండటమే కారణమన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇక, కల్తీ కల్లు మాఫియాకు కొందరు రాజకీయ నేతల అండదండలు ఉండటం మరో కారణమన్న ప్రచారం ఉంది.

# బోనమెత్తిన లష్కర్

(మొదటి తరువాయి)

మహిళల బోనాలు, కోలాటాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, యువతీ యువకుల నృత్యాల కోలాహలాలు ఆద్యంతం అందరినీ ఆకట్టుకున్నాయి. వేలాది మంది మహిళలు, భక్తులు, సందర్శకులు అమ్మవారికి బోనాలు, సాక, తొట్టెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 11.40 గంటలకు ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, ఈవో గుత్త మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు తదితరులున్నారు. అనంతరం అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. తెలంగాణ ప్రజలను చల్లగా చూడాలనీ, అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్టు సీఎం తెలిపారు. ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో దేవాలయానికి రాగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, మొదటి బోనం సమర్పించారు. ఉదయం 4.10 గంటలకు పొన్నం దంపతులు మొదటి పూజ నిర్వహించారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పొన్నం.. రాష్ట్రమంతా వర్షాలు,పడి, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించారు.

**మహంకాళి అమ్మవారి దర్శనానికి పలువురు..**

శ్రీఉజ్జయినీ మహంకాళి బోనాల సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోట నీలిమ, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్, పలువురు హైకోర్టు జడ్జీలు, షిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద, ఆర్యవైశ్య కమిషన్ కాల్వ సుజాత అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. బోనాల జాతరను పురస్కరించుకొని దేవాదాయ శాఖాధికారులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు సాధారణ భక్తులకు మూడు క్యూలైన్లు, బోనాల సమర్పించే మహిళలకు రెండు క్యూలైన్లు, వీఐపీలకు ఒక క్యూలైన్ ఏర్పాటు చేశారు. మొత్తం ఆరు క్యూలైన్ల ద్వారా భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. బోనాల సందర్భంగా సికింద్రాబాద్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని రోడ్ల నుంచి ఇతర మార్గాల వైపు ట్రాఫిక్‌ను మళ్లించారు. ప్రధానంగా పోలీస్ అధికారులు జాతరను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రయత్నించినప్పటికీ.. కొందరి అత్యుత్సాహం కారణంగా భక్తులు, మీడియా ప్రతినిధులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇక జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించనున్న భవిష్యవాణి(రంగం) కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

# ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

(మొదటి తరువాయి)

ఇద్దరు కుమార్తెలు కాగా, కుమారుడు కోట ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రంగస్థల కళాకారుడైన కోట చదువు పూర్తయ్యాక భారతీయ స్టేట్‌బ్యాంకులో క్యాషియర్‌గా కొన్నాళ్లు పనిచేశారు.

**'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి**

1978లో వచ్చిన 'ప్రాణం ఖరీదు' సినిమాతో కోట నటుడిగా తెలుగు తెరకు పరిచయమయ్యారు. అయితే, ఉద్యోగ బాధ్యతల కారణంగా ఆ తర్వాత ఐదారేండ్లు సినిమాలకు దూరంగా ఉన్నారు. అయితే, రంగస్థలానికి మాత్రం దూరం కాలేదు. ఈ క్రమంలో 1985లో వచ్చిన టీ కృష్ణ సినిమా 'ప్రతిఘటన' కోటకు నటుడిగా బ్రేక్ ఇచ్చింది. అక్కడి నుంచి ఆయన వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగుతోపాటు తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో ఎన్నో గొప్ప పాత్రలు పోషించారు. ప్రతినాయకుడిగా, హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్ని పోషించి తెలుగువారి అభిమాన నటుడిగా ఎదిగారు. నటజీవితంలో తొమ్మిది నంది పురస్కారాలు అందుకున్నారు.'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమాకు సైమా అవార్డును కూడా అందుకున్నారు. 2015లో కేంద్ర ప్రభుత్వం ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. 'ప్రతిఘటన', 'అహనా పెళ్లంట', 'బావాబావా పన్నీరు', 'శివ', 'శత్రువు', 'గాయం', 'మామగారు', 'బావ బావమరిది', 'అలెగ్జాండర్', 'లిటిల్ సోల్జర్స్', 'మనీ', 'ఆమె', 'హలోబ్రదర్', 'ఆయనకి ఇద్దరు'.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. సూపర్ స్టార్ కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, సాయిధరమ్‌తేజ్ ఇలా టాలీవుడ్ అగ్ర, యువ హీరోలతో నటించారు.

**ఎమ్మెల్యేగా ప్రజాసేవ**

వాజ్‌పేయికి వీరాభిమాని అయిన కోట 1999లో బీజేపీలో చేరారు. 1999-2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ తర్వాత ఆయన రాజకీయాలకు దూరమయ్యారు.

**మహాప్రస్థానంలో అంత్యక్రియలు**

సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. ఫిలింనగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు ఆయన అంతిమయాత్ర కొనసాగింది. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

**కోట మృతికి ప్రముఖుల సంతాపం**

తెలుగు సినీ నటుడు కోట శ్రీనివాస్‌రావు మరణం బాధాకరమని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. 750కిపైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా, విలన్‌గా విభిన్న పాత్రలు పోషించిన కోట శ్రీనివాస్‌రావు మరణం తెలుగు సినిమా రంగానికి తీరనిలోటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాలుగు దశాబ్దాల నటనా ప్రయాణంలో అనేక విలక్షణమైన పాత్రలు పోషించిన కోట శ్రీనివాస్‌రావు తెలుగు సినిమా పరిశ్రమపై చెరగని ముద్ర వేసిన గొప్ప నటుడని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. కోట శ్రీనివాస్ మరణవార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాయని సినిమాటోగ్రఫీ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. కోట శ్రీనివాస్‌రావు మృతి ఎంతగానో బాధించిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనరసింహ తదితరులు కోట మృతికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నీళ్ల కోసం వెళ్తే.. ప్రాణాలు తీస్తున్నారు

- ఆదివారం ఒక్కరోజే 59 మంది మృతి
- మృతుల్లో చిన్నారులు, మహిళలు
- గాజాలో తీవ్రమైన జల సంక్షోభం
- పాలస్తీనాలో 58 వేలకు చేరిన మృతులు



**డెయిర్ అల్ బలా .జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గాజాలోని సామాన్య పౌరులపై ఇజ్రాయిల్ దాడులు పాశవికంగా కొనసాగుతున్నాయి. తాగునీటి కోసం ఓ ప్రాంతంలో గుమిగూడిన జనంపై ఆదివారం జరిపిన దాడిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో అభం శుభం ఎరుగని చిన్నారులు కూడా ఉండడం హృదయాలను కలచివేస్తోంది. గాజా స్ట్రిప్‌లో తాగునీటికి సైతం కటకట ఏర్పడుతోంది. గుక్కెడు నీటి కోసం పాలస్తీనియన్లు సహాయ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ అమానుషంగా దాడులు చేస్తోంది. దీంతో చివరికి కలుషిత నీటిని సైతం వాడుకునేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారు. నీటి కోసం కేంద్రాల వద్దకు తరలి వస్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు జరుగుతున్నాయి. నీటి పంపిణీ కేంద్రాలను బాంబు దాడితో ధ్వంసం చేశారు. మొత్తంగా ఇజ్రాయిల్ దాడులలో ఆదివారం 59 మంది చనిపోయారు.గాజాలోని అనేక నీటి వనరులను ఇజ్రాయిల్ ధ్వంసం చేస్తోంది. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పారిశుధ్య పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. బావులు, బోర్‌వెల్స్ సహా అనేక నీటి వనరులను ఇజ్రాయిల్ ఓ పథకం ప్రకారం నాశనం చేస్తోంది. 'నీటి ప్లాంటు వద్ద నాలుగు గంటలకు పైగా వేచి ఉన్నాం. ఎందుకంటే నీటి లభ్యత తక్కువగా ఉంది. గంటల తరబడి నిలబడ్డా చివరికి వట్టి చేతులతో వెళ్లాల్సి వస్తోంది' అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ్రయులైన పాలస్తీనా ప్రజలు తలదాచుకుంటున్న ప్రాంతాలను కూడా ఇజ్రాయిల్ దళాలు వదలడం లేదు. తాజా మరణాలతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 58 వేలు దాటిందని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది.ఎలాంటి జాప్యం లేకుండా పాలస్తీనా అధికారులు ఇంధన సరఫరాలకు అనుమతించాలని పాలస్తీనా రెడ్ క్రీసెంట్ సొసైటీ కోరింది. లేనిపక్షంలో ఆస్పత్రులకు అంబులెన్సులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఉండవని ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా అమెరికా, ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో నడుస్తున్న సహాయ శిబిరాలపై దాడులు చేసి ప్రజలను హతమారుస్తున్నందుకు డోనాల్డ్ ట్రంప్‌ను ప్రాసిక్యూట్ చేయాలని హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. గాజాలో నరమేధానికి మద్దతు ఇస్తున్నందుకు ట్రంప్‌ను బాధ్యుడిగా చేసి విచారించాలని జెనీవాలోని హక్కుల సంఘం అంతర్జాతీయ సంస్థలను కోరింది.

## 2025 జూలై 14, సోమవారం తెలుగు పంచాంగం




**మాస - పక్షం**
**మాసం:** ఆషాఢమాసం (అమాంత)
**పక్షం:** శుక్లపక్షం
**తిథి**
**ద్వాదశి:** జూలై 13 రాత్రి 3:15 నుంచి జూలై 14 సాయంత్రం 4:30 వరకు
**త్రయోదశి:** జూలై 14 సాయంత్రం 4:30 నుంచి జూలై 15 సాయంత్రం 5:58 వరకు
**నక్షత్రం**
**ఆశ్లేష:** జూలై 13 సాయంత్రం 9:01 నుండి జూలై 14 ఉదయం 8:05 వరకు
**మఘ:** జూలై 14 ఉదయం 8:05 నుండి జూలై 15 ఉదయం 7:17 వరకు
**శుభ సమయాలు**
**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 4:18- 5:05
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 12:01- 12:52
**అశుభ సమయాలు**
**రాహుకాలం:** ఉదయం 7:33 - 9:10
**యమగండం:** మధ్యాహ్నం 10:46 - 12:23
**దుర్ముహూర్తం:** ఉదయం 11:06 - 11:59
**వర్జ్యం:** మధ్యాహ్నం 2:00 - 3:44

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



**బడంగ్ పేట్,జులై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై గ్రామస్తులు మరియు రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లోనిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి, సామ నిషికాంత్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

• సమతా ప్రకాష్



**మహేశ్వరం, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఆర్డినెన్స్ చారిత్రాత్మకమని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం అభినందనీయమని, బీసీలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆమె అన్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోవడం దురదృష్టకరమని, కాంగ్రెస్ పార్టీ మార్క్ గా 42 శాతం రిజర్వేషన్లు నిలిచిపోతాయని సమతా ప్రకాష్ అభిప్రాయపడ్డారు.

# విలువలతో విపంచి గేయ సంపుటి ఆవిష్కరణ




**కరీంనగర్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సమాజ నిర్మాణానికి దోహదపడే విలువలతో కూడిన విపంచి గేయ సంపుటిని ప్రముఖ కవి నగునూరి రాజన్న రచించారు. ఆదివారం వాగేశ్వరీ డిగ్రీ కళాశాలలో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ఈ సంపుటిని కస్తూరి మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం సేనాధిపతి, వేములవాడ ద్రోణాచారి, కోవెల సంతోష్ కుమార్, కె.బి. శర్మ, అన్నాడి గజేందర్ రెడ్డి తదితరులు విపంచి గేయాల్లోని తాత్వికత, వివిధ శైలుల గేయాలు, సామాజిక సందేశాలు గురించి ప్రశంసించారు.నగునూరి రాజన్న దంపతులు తమ రచనను మనమరాళ్లు అక్షర, ఆర్ణలకు కానుకగా అందించారు. కార్యక్రమంలో సాహిత్యవేత్తలు, కవులు, సంగీత దర్శకులు, ఆధ్యాత్మికవేత్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజుకు ఘన స్వాగతం పలికిన ఆచారి





**కడ్తాల్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కల్వకుర్తి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కడ్తాల్ టోల్గేట్ వద్ద మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి గారు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మైసిగండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, "రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అని సోము వీర్రాజు ఆకాంక్షించారు. తదుపరి ఆమనగల్ బిజెపి కార్యాలయంలో తెలంగాణ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించి, "రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవంలో పాల్గొన్న దేపభాస్కర్ రెడ్డి



**జెల్ పల్లి, జులై 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని శ్రీరామ్ కాలనీ బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్న రవి కుమార్, జహంగీర్, మాజీ కౌన్సిలర్ యాదగిరి,బాబు, పాండు బిక్షపతి మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి,జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సత్తెనపల్లి రూరల్ మండలం వెన్నాదేవి గ్రామం వావిలాల నగర్ నందు కోటి ముప్పై రెండు లక్షల యాభై వేలతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ కళ్యాణమండపంనకు శంకుస్థాపన చేసి,రేపో్కొ బ్యాంకు వాళ్ళు 61 మంది ఒంటరి మహిళలకు స్వయం ఉపాధి కొరకు ఉచిత కుట్టు మిషన్ లు, విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్



**నిజాంపేట్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో శ్రీనివాస్ నగర్ పార్క్ లో సిటీ న్యూరో సెంటర్ మియాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు కావున ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న సిటీ న్యూరో సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ సాయి దినేష్, చక్రధర్ రెడ్డి, ఆప్తో గుప్తా, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకుళ్ళ అనంతలక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ





**ఖమ్మం,జూలై 13( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మధిర ఆర్య వైశ్య ప్రముఖులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు గుప్త సతీమణి, కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బారకోటేశ్వర మాతృమూర్తి ఇరుకుళ్ళ అనంతలక్ష్మి (75) కన్నుమూశారు . అమె భౌతికకాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు గుప్త , ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్ గుప్త , ప్రచార కార్యదర్శి కొప్పరపు బలరాం గుప్త , సత్తుపల్లి నియోజకవర్గ బాధ్యులు పసుమర్తి రాంబాబు గుప్త , రాజకీయ విభాగం చైర్మన్ రంగా హనుమంతరావు గుప్త , ఉపాధ్యక్షులు ఇరుకుళ్ళ సురేష్ గుప్త , మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి గుప్త, ప్రధాన కార్యదర్శి కాజా చక్రధరరావు, మాజీ మండల అధ్యక్షులు కుంచం కృష్ణారావు, ఉపాధ్యక్షులు మైలవరపు వీరభద్రరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, సుగ్గల శ్రీనివాసరావు, మైలవరపు సత్యనారాయణ, నందిగామ పురుషోత్తం, కాజా కిరణ్ కుమార్, పబ్బతి జగదీష్, ఇరుకుళ్ళ నాగేశ్వరరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# మంఖల్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం,జులై 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖల్ గ్రామంలో జరిగిన శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,నాయకులు భాస్కర్ రెడ్డి,శ్రీకర్ గౌడ్,రాజు నాయక్,మహేష్,కప్పల రాజు,సల్మాన్ రాజు,దేవేందర్,జై సూర్య,బాట రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

- బోనాల సమర్పించిన మహిళలు



**చేవెళ్ల,జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చంద్ర రెడ్డి నగర్ కాలనీ, సాయి కృష్ణ కాలనీ, టీచర్స్ కాలనీ, లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేకత పూజలు చేయించి ఆలయ కమిటీ చైర్మన్ దేవర సమతవెంకటరెడ్డి, ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం పోతురాజుల వేషధారణలో ఆటపాటలతో బోనాలను ఊరేగించారు. ప్రజలు బోనం ఎత్తుకొని గ్రామ దేవత పోచమ్మకు ఆదివారం రోజున చేవెళ్ల లో వివిధ కాలనీలలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు రాష్ట్ర పండుగగా ప్రకటించిందని చెప్పారు. ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలు అంటేనే ప్రాంతాలలో ఎంతో సందడి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోని ప్రజాప్రతిని వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్లకు వేములనర్వలో ఇంటి స్థలాల పంపిణీ

- ముఖ్య అతిథులుగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ.




**కేశంపేట, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం, వేములనర్వ గ్రామ శివారులో సినీ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి,ప్రముఖ సినీ నటుడు ఆలీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ రంగంలో కళాకారుల కృషి, ప్రతిభ ఎనలేనివని కొనియాడారు. వారికి ఇంటి స్థలాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీతో పాటు పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. ఈ స్థలాల పంపిణీతో ఆర్ట్ డైరెక్టర్ల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిందని, ఇది వారి కుటుంబాలకు భద్రతను చేకూరుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఎలిగేడు పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోడూరి సత్యనారాయణ



**ఎలిగేడు, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎలిగేడు గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోడూరి సత్యనారాయణ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మామిడాల రమేష్ గారు ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా గ్యాజంగి నాగరాజు, యువజన సంఘం అధ్యక్షుడిగా గుండేటి మురళి, ప్రధాన కార్యదర్శిగా వంగ సాగర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# కాళికామాత 13వ వార్షికోత్సవ బోనాల పండుగ



**శాలిగౌరారం,జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నకిరేకల్ పట్టణంలోని సంతోష్ నగర్ లో స్వయంభుగా వెలసిన శ్రీ కాళికా మాత అమ్మవారి 13వ వార్షికోత్సవ ఉత్సవాలు 11,12 వ తారీకు నుండి జరుగుతుండగా ఆదివారం 13వ తారీకు న బోనాల ఉత్సవం సందర్భంగా మొదటి బోనం యూత్ కాంగ్రెస్ నాయకులు పోరెండ్ల శివ ఇంటి నుండి వెళుండగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ పోతుల సునీత రవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# మంథనిలో ఘనంగా ముగిసిన భాగవత సప్తాహం



**మంథని, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మంథని పట్టణంలోని కమాన్‌పూర్ వీధిలో మహావాది కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం ఆదివారం ఘనంగా ముగిసింది. మహావాది సరోజినీ దేవి నరసయ్య గారి సంవత్సరీకాన్ని పురస్కరించుకుని, కుమారులు సుధీర్, సతీష్ కుమార్, విజయ్ కుమార్ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ ప్రవచనాలు భక్తులను మంత్రముగ్ధులను చేయగా, బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం భాగవత పారాయణం చేశారు. 8 రోజులపాటు జరిగిన ఈ యజ్ఞంలో పట్టణంలోని అన్ని వాడల నుంచి భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అల్పాహారం, సాయంత్రం భోజనం, చివరి రోజు సహస్ర ప్రభోజనం నిర్వహించారు.ఆదివారం రుక్మిణీ -శ్రీకృష్ణ కళ్యాణం వేడుకలు వేదమూర్తులు రామడుగు శ్రీరాములు, దుద్దిళ్ళ మారుతి, అవధానుల కిషోర్, పెంజర్ల సురేష్, మారుపాక జెఫ్రీ, గొలువుల శాస్త్రుత్తంగా నిర్వహించారు. అనంతరం భాగవత గ్రంథాన్ని తలపై పెట్టుకొని ఊరేగింపు, మహిళా భక్తుల కోలాటం, భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీ దత్తాత్రేయ ఆలయం వద్ద స్వామివారిని ఘనంగా సత్కరించి కార్యక్రమాన్ని ముగించారు.

## పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

# విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం





**కల్వకుర్తి, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద గత తొమ్మిదిరోజులుగా నిరంతరాయంగా కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం అనేక కుటుంబాల్లో చూపుకు కొత్త వెలుగు పంచింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్-సీవోవో అయిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్‌గా స్వయంగా శిబిర కార్యకలాపాలను పర్యవేక్షించగా, నియోజకవర్గానికి చెందిన వేలాదిమంది ప్రజలు వైద్య సేవలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "మనం మొదటిసారి ఏర్పాటు చేసిన కంటి శిబిరానికి ప్రజలు చూపిన స్పందనను గమనించి, నిరుపేద కుటుంబాలకు కంటి ఆరోగ్యంపై మరింత అవగాహన అవసరమని



గుర్తించాం. ఎంతో మంది ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వలన కంటి వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ శిబిరాల్లో వారు స్వచ్ఛందంగా పాల్గొని పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన వారికి ఉచిత అద్దాలు, అవసరమైన వారికైతే శుక్లాల ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది," అని తెలిపారు. మొత్తంగా తొమ్మిదిరోజులపాటు నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి దాదాపు 6 వేల మంది హాజరయ్యారు. వీరిలో 4,400 మందికి పైగా కంటి పరీక్షలు జరిగాయి. అవసరమైన వారికి 3 వేలకుపైగా ఉచిత కంటి అద్దాలు అందించగా, 176 మంది ఆపరేషన్‌కు ఎంపికయ్యారు. వీరిలో 153 మందికి విజయవంతంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. ఒక్కొక్కరి చూపును తిరిగి తెచ్చేందుకు ఫౌండేషన్ చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు అన్నారు. సేవల పట్ల ప్రజలు చూపిన నమ్మకమే తమను ముందుకు నడిపిస్తోందని, త్వరలోనే నియోజకవర్గంలోని మిగతా మండలాల్లోనూ ఈ శిబిరాలను కొనసాగించనున్నామని రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, నాగిళ్ల శివ, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భావజాలాన్ని నింపిన దాశరథి రచనలు




**హైదరాబాద్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : తెలంగాణ ఉద్యమ కవిత్వానికి పునాది వేసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు శత జయంతిని పురస్కరించుకుని జాతీయ సాహిత్య పరిషత్ - తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వాత్సల్య సింధు భవనంలో సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ పూర్వ జాతీయ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, "నా తెలంగాణ కోటి రతనాల వీణ" వంటి పదాలతో ప్రజల గుండెల్లో జాతీయ భావజాలాన్ని నింపిన ధిక్కార కవి దాశరథి అని కొనియాడారు. నిజాం రాజవంశపు అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల భావోద్వేగాలను తన కవిత్వంలో ప్రతిబింబించిన యోధుడిగా ఆయనను అభివర్ణించారు. జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ ఉపాధ్యక్షులు గాజుల రవీందర్ మాట్లాడుతూ, దేశ సంస్కృతిని కాపాడే కవిత్వం అవసరమని, దాశరథి రచనలు జాతీయ చైతన్యానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కేవలం ఉద్యమ కవిత్వమే కాకుండా దేశభక్తి కవిత్వాన్ని పుంఖానుపుంఖాలుగా రచించి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన మహాకవి అని వివరించారు. ఈ సమావేశంలో స్తంభంకాడి గంగాధర్, ముత్తినేని శ్రీనివాస్, గంగుల శ్రీకర్, భోగ శ్రీనివాస్, కర్నాల సమత, రాజభాను చంద్ర ప్రకాశ్, శ్రేయాన్స్, శన్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్-వీరమరణం..!

పీడిత ప్రజల పక్షాన
అణగారిన వర్గాల రక్షణ కోసం
దొరలు-భూస్వాముల
గడీలను గడగడలాడించి

హాయిగా.! ఎర్రమందారమై
భూతల్లి యెదలో సేదదీరా
రాచకొండ-సిరికొండ
నల్లమలల జనసంద్రాన
గద్దరన్న యుద్ధనౌక
తుపాకుల మోతలతో
తీరము దాటిపోయింది

కాలుకు గజ్జె గట్టి
భుజాన గొంగడేసి
ఎర్రజెండాను చేతబూని
కామ్రేడ్..! లాల్ సలామ్..!! అంటూ
కదన రంగంలో ముందుకు దూకినోడు
జనం గుండెల్లో చిరస్థాయిగా నిల్చినోడు

ఈ వర్ణ వ్యవస్థకు తుపాకులే శరణ్యమని
ప్రగాఢ విశ్వాసము కలిగిన కమ్యునిస్టు
జనము గుండెల చప్పుడు విన్నవాడు
జనచేతనమై అరుణపతాకం ఎత్తినవాడు

జనుల జానపదానికి జీవం పోస్తూ
గాయాల గుండెలపై గేయాలు పాడుతూ
ఆటపాటలతో జనాధరణ పొందినవాడు
జీవిత చరమాంకం విప్లవం నడిపినవాడు
బ్యాలెట్టును విభేదించిన విప్లవ యోధుడు
అసమానతపై యుద్ధం చేస్తూ తీరం చేరాడు

ఆశయ సాధనకోసం లక్ష్య సాధనతో
కార్మిక సంఘాలకు కర్షక సంఘాలకు
కారడవిలో గుట్టల మాటున విప్లవ సారథై
ఆదివాసుల అండదండతో అడవి అన్నగా
అమరజీవిగా యుద్ధనౌకలో తీరం దాటాడు

గద్దర్ తుపాకి తూటల వైనం హాస్యాస్పదం
అతడు తూటాలు పేల్చితే జనాలు జేజేలు
ద్రోహుల మదిలో మాత్రం సంఘవిద్రోహుడు
వెన్నులో దిగిన తూటా తనను నేలకూల్చక
వెన్ను గన్నై గళమై-వెన్నుదన్నుగా నడిపింది డెబ్బై ఐదు వసంతాలు
నిండుగా నింపింది

వేటాడిన పోలీసుల తుపాకులే..!
ప్రభుత్వ లాంచనాలతో ఘనంగా
గౌరవ వందనాలు స్వీకరించాయ్..!!
పోరాట వీరునికి శ్రద్ధాంజలి ఘటించాయ్.!!!
యుద్ధనౌక గద్దరన్నది నిజంగా వీరమరణమే
లోకంలో ఎంతటివారలైనా ప్రజాకోర్టులో
ధర్మాసనం ముందు తలలు వంచవల్సిందే

మీ మార్గం సామాజిక పోరాటం
మీ ప్రాణత్యాగం చిరస్మరణీయం
మీ అంతిమ లక్ష్యం బోధిసత్వం
మీకు సబ్బండ జాతుల నీరాజనం
మీదీ..! దేశచరిత్రలోనే వీరమరణం
మీకు జోహార్లు..! విప్లవ జోహార్లు..!!

డా"జోగు కృష్ణయ్య
రంగారెడ్డి జిల్లా



# ఘనంగా దుండిగల్ దుర్గమ్మ బోనాల జాతర



**దుండిగల్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ గ్రామంలో శ్రీ మహాగణపతి సప్తమాతృక సహిత ఆలయ దుర్గమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. "ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో ఉండాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చినంగి వెంకటేష్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, ఆకుల ప్రేమ్, గోపాల్ రెడ్డి, కావాలి గణేష్, పండుగ శ్రీశైలం, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ దుర్గమ్మ బోనాల పండుగలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**దుండిగల్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీలో జరిగిన శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి సమర్పించారు. అనంతరం కండ్లకోయ సాయి గీత ఆశ్రమంలో పీఠాధిపతి శ్రీ శ్రీ సాయికుమార్ బాబా ఆయనకు శాలువాతో సత్కారం చేసి ఆశీర్వదించారు. "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి" అని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిఎచ్. వేంకటేశం, ప్రభాకర్ రెడ్డి, కావలి గణేష్, లింగం గౌడ్, ఆకుల ప్రేమ్ కుమార్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేశ్, అమరం ముత్యం రెడ్డి, కొత్తపేట శ్రీను, నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్చలేక విమర్శలు చేస్తున్న జైపాల్ యాదవ్

- కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్చలేక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శలు చేస్తున్నారు" అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అభివృద్ధి చేయలేకపోయిన జైపాల్ యాదవ్, ఇప్పుడు ప్రెస్ మీట్లు పెట్టి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. "వంద పడకల హాస్పిటల్ మంజూరుకు ఆర్థిక శాఖ క్లియరెన్స్ లేకుండా జీవో సృష్టించి, ఎన్నికల ముందు ప్రజలను మోసం చేశారు" అని తెలిపారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ జరుగుతున్నాయని పేర్కొన్నారు. "బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డుపడకుండా ఉండాలి" అని సూచించారు.

# పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చేవెళ్ల పట్టణంలోని రంగారెడ్డి నగర్, వీరభద్ర నగర్, చంద్రారెడ్డి నగర్ కాలనీల్లో జరిగిన పోచమ్మ బోనాల పండుగలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈర్లపల్లి గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని, "అమ్మవారి దయతో వర్షాలు పడాలి, ప్రజలు పాడిపంటలతో సుఖంగా ఉండాలి" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న దేప భాస్కర్ రెడ్డి సిహెచ్.యాదయ్య



**మహేశ్వరం,జులై 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మరియు అమీర్‌పేట్ గ్రామం లో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమాల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన బీరప్పఅక్క మహంకాళి దేవాలయం మరియు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్,అంద్య నాయక్,గల్ల శ్రీకాంత్,శ్రీను,బాలయ్య, కేజే ప్రసాద్,యాదగిరి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తొలగింపులో శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం..

- బస్తీల్లో దుర్గంధం



**హైదరాబాద్,జులై 13 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో చెత్త తొలగింపులో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని నూర్‌నగర్, ఇబ్రహీంనగర్, గురుబ్రహ్మనగర్ బస్తీల్లో చెత్తను 3 నుంచి 5 రోజులకు ఒకసారే తొలగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గురుబ్రహ్మనగర్‌లో ప్రధాన రోడ్డు పక్కన చెత్తను కుప్పలుగా వేస్తున్నారు. ఇండ్లనుంచి తీసుకువచ్చిన చెత్తను ఇక్కడ గుట్టలుగా వేస్తున్న బల్దియా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది దానిలోంచి స్క్రాప్‌ను వేరు చేసి పక్కకు పెట్టుకుంటున్నారు. అవసరమైన వస్తువులను తీసుకువెళ్లిన తర్వాత చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించకుండా అక్కడే వదిలిపెట్టడంతో దారిన వెళ్లేవారు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతాల్లో చెత్తను ప్రతిరోజూ తొలగించేలా చర్యలు తీసుకోవాలని నీలగిరి ఎక్స్ ప్రెస్ ద్వారా స్థానికులు కోరుతున్నారు.

# నేడు నియోజకవర్గంలో శ్రీధర్ బాబు పర్యటన

**మహాదేవపూర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేడు మహాదేవపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9:30 గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ (గర్ల్స్) పాఠశాలలో గీవ్ ఎన్జీవో ఆధ్వర్యంలో 650 మంది విద్యార్థులకు స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేయనున్నారు. 11 గంటలకు బిఎల్ఎం గార్డెన్స్ కమ్యూనిటీ హాలులో వడ్డీ లేని రుణాలు 70 లక్షలు, భీమ పథకం కింద 74 లక్షల చెక్కులు మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేయనున్నారు. 12:30కు మహా ముత్తారంలో 1.20 కోట్లతో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయం, పిఎసీఎస్ భవనాన్ని ప్రారంభించనున్నారు. 1:00 గంటలకు వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2:00కు బోర్ల గూడెం గ్రామపంచాయతీ, అంగన్వాడీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.

# తోట మైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్నగర్,జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తోట మైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆషాఢ మాసం బోనాలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని కురిహిని శెట్టి కాలనీ లో జరిగిన ఆషాఢ మాసం బోనాలు ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తోట మైసమ్మ అమ్మ



వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకుంటారని తోట మైసమ్మ తల్లి వారి మొక్కులు స్వీకరించి, భక్తుల కోరికలు తీర్చాలని ఆయన అమ్మ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కామర్తి ఈశ్వరయ్య, మద్దూరి రాఘవేందర్, లీడర్ రఘు, డీలర్ రఘు, దోమ సాయి కుమార్, భీమరాజు, అశోక్ చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురం అమోఘం చిన్నారి నృత్యం




**షాద్ నగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్నగర్, మధురమైన గానాలతో చేసిన చిన్నారి అక్షయ కూచిపూడి నృత్యం చూపారులను ఎంతగానో అలరించింది. గురు పూర్ణిమ ను పురస్కరించుకొని హైదరాబాద్ బిల్లా ఆడిటోరియం లో శ్రీ రాజరాజేశ్వరి భరత కళా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రబోదయ డాన్స్ అండ్ మ్యూజిక్ షాద్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య గురువు రంజు ప్రవీణ శిష్యురాలు అక్షయ ఒక పరి ఒక పరి వయ్యారమే.. అంటూ అభినయ ఆహాభావాలతో అలభరించిన నృత్యం చూపరులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో నాట్య గురువు మాట్లాడుతూ... సాంప్రదాయ మైనటువంటి ఈ కళ పట్ల అభిమానంతో శిక్షణ అందిస్తున్న తల్లిదండ్రులను వారు అభినందిస్తూ. విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. నాట్య గురువు రంజు ప్రవీణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. అలాగే చక్కటి ప్రదర్శనను ప్రదర్శించిన విద్యార్థులకు, ప్రశంసా పత్రం, మెమెంటోళ్లను శ్రీ రాజరాజేశ్వరి భరత కళ సేవా సమితి నిర్వాహకుల చేతుల మీదుగా అందించారు.

## గాంధీనగర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీపై శివ కుమార్ ఆగ్రహం




**కల్వకుర్తి, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి గత సంవత్సరం నుంచే మంచినీరు వృధాగా పోతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు నామమాత్రంగా వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. "తక్షణమే పైపులైన్‌ను మరమ్మతు చేసి, నీటి వృథా ఆపాలి" అని సామాజిక వేత్త శివకుమార్ కోరారు.

## మహంకాళి అమ్మవారి పై ఒగ్గు రాముని పాట కు ఫిదా అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...




**అంబర్పేట్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆషాడ మాస బోనాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అంబర్పేట మహంకాళి అమ్మవారి పైన రాసి పాడిన పాటను కేంద్ర బొగ్గు, ఘనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి ఒగ్గు రాము వినిపించడంతో ఒగ్గు రామున్ని అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ స్థానిక యువకుడు ఒగ్గు రాముడు కళల పట్ల ఆసక్తిని కనబరుస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక భావనతో కూడిన పాటని రాసుకుని, సనాతన ధర్మంలో ఉన్న ఒగ్గు కథలు ఇప్పటికి పరిరక్షిస్తూ, భక్తి భావన కలిగిన పాటల్ని రాసి పాడుతున్నందుకు నేటి యువతరం ఇలాంటి యువకులను ఆదర్శంగా తీసుకొని మార్గదర్శకంగా నిలవాలని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, లంకాల దీపక్ రెడ్డి, ఏడెల్లి అజయ్ కుమార్, సి.నందకిషోర్ యాదవ్, పీ.నాగరాజు చారి, ఏడెల్లి బాలు, ఏ.యశ్వంత్, సునీల్, కోడూరు శ్రీశైలం, రవి, రమేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని తెనుగువాడ వద్ద గల శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు, రైతాంగం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ముదిరాజ్ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బోనాల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## కండ్లకుంట భూ వివాదం

• చెంచుల సాగును అడ్డుకున్న అటవీశాఖ



**అమ్రాబాద్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని కండ్లకుంట భూమి వివాదం దశాబ్దాలుగా కొనసాగుతుండగా, చెంచులు చెట్లు తొలగించి సాగు ప్రారంభించేందుకు ప్రయత్నించడంతో అటవీశాఖ అధికారులు అవరోధం కలిగించారు. గత ప్రభుత్వాలు, న్యాయస్థానాలు తమకు న్యాయం చేయలేదని చెంచు సేవాసంఘం అధ్యక్షుడు దాసరి నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జంగంరెడ్డిపల్లి, పదర గ్రామాల చెంచులు సహా 50 మందికిపైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవరకొండలో క్రికెట్ టోర్నమెంట్‌కు శ్రీకారం




**దేవరకొండ, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యువ నాయకుడు రమావత్ హిమవంత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుమ్మడవల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. షేక్ ఇస్మాయిల్ పర్యవేక్షణలో జరిగే ఈ టోర్నమెంట్‌కు జూలై 18 చివరి తేదీగా, జూలై 19 ప్రారంభ తేదీగా ప్రకటించారు. మొదటి బహుమతి 20,116, రెండవ బహుమతి 15,116, మూడవ బహుమతి 10,116గా నిర్ణయించారు. ఎంట్రీ ఫీజు 800. పి. మల్లేష్, చింటూ (వినోద్) టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

## కడ్తాల్ విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



**కడ్తాల్, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని ఓ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్‌పై లోడింగ్ అధికంగా ఉండటంతో తరచూ ట్రిప్పింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించి, కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ అధికారులతో తక్షణమే మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## అడక్వాషి రద్దు చేయాలి

• బంజారా ఉద్యోగుల సంఘం డిమాండ్



**మిర్యాలగూడ, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు అడ్డుగా మారిన అడక్వాషి విధానాన్ని రద్దు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్, కొండ లింగయ్య, భాష్య తదితరులు ఆదివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, ఖాళీగా ఉన్న పోస్టులను జనరల్ కేటగిరీ కింద మార్చడం వల్ల రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. తుంగతుర్తి పర్యటనకు వచ్చే సీఎం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని కోరారు. అవసరమైతే ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్వయంగా సీఎంను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు.

## బిజెపి దిమ్మె ధ్వంసంపై గంగిశెట్టి నాగరాజు ఆగ్రహం




**చారకొండ, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల చంద్రాయన్‌పల్లి గ్రామంలో బిజెపి పార్టీ జెండా దిమ్మె పైపును ధ్వంసం చేసిన ఘటనపై జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు తీవ్రంగా స్పందించారు. ఆదివారం బిజెపి నాయకులు దిమ్మె వద్దకు చేరుకొని చారకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. "ప్రజాస్వామ్యంలో పార్టీ గుర్తులను ధ్వంసం చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య. దుండగులను గుర్తించి శిక్షించాలి" అని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ వెంకట్ గౌడ్, కన్నా, చంద్రారెడ్డి, శ్రీను, గోలి రాజు, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో 'సంకల్ప్ సే సిద్ధి' కార్యక్రమం



**జీడిమెట్ల, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'సంకల్ప్ సే సిద్ధి' కార్యక్రమాన్ని జీడిమెట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ సహకారంతో 500 మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమం నిర్వహించగా, బీజేపీ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, 132 డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "మీది అబద్ధాల కాంగ్రెస్, మాది అద్భుతాల బీఆర్ఎస్"

• లావణ్య జగన్



**మహేశ్వరం, జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"కేసీఆర్‌ను తిట్టే అర్హత కాంగ్రెస్‌కు లేదు. తెలంగాణ ముద్దుబిడ్డ కవితపై మాట్లాడే నైతిక హక్కు లేదు" అని బీఆర్ఎస్ మహిళా విభాగం మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ మండిపడ్డారు. 'అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, పదేళ్ల పాలనలో అద్భుతాలు చేసిన కేసీఆర్ గారిని విమర్శించే హక్కు లేదు" అని ఆమె పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, ఆసుపత్రుల్లో జనన ప్రోత్సాహం, బీసీలకు 62 శాతం రిజర్వేషన్ కోసం కేసీఆర్ చేసిన ప్రయత్నాలను గుర్తు చేశారు. "బీసీల రిజర్వేషన్లను అడ్డుకున్న కాంగ్రెస్, ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్ అంటూ మాట్లాడడం విడ్డూరం. కేసీఆర్ పథకాలను కాపీ కొట్టి గొప్పలు చెప్పడం కాంగ్రెస్ నేతల నైతికతను చూపుతోంది" అని లావణ్య జగన్ విమర్శించారు. కవితపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని, "తెలంగాణ ముద్దుబిడ్డ అయిన కవితక్క గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు" అని స్పష్టం చేశారు.

## ఈ నెల 16న టీపీసీసీ ఇంచార్జ్ దయాకర్ పర్యటన

**కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీపీసీసీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఈనెల 16న ఉదయం 10 గంటలకు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో (ఇందిరా గార్డెన్స్) ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు, పార్టీ పునర్నిర్మాణ లక్ష్యంగా జిల్లాల వారీగా నేతలతో సమావేశం జరుగుతుంది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, పిసిసి, డిసిసి సభ్యులు, రాష్ట్రస్థాయి చైర్మన్లు పాల్గొననున్నారు.

## కీసర శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్...



**కీసర గుట్ట, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆదివారం కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల మున్నూరు కాపు సంఘానికి జరిగిన ఎన్నికలలో సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మొదటిసారి కీసర కు వచ్చిన సందర్భంగా శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం కీసర మండల శాఖ ఘన స్వాగతం పలికింది. అనంతరం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పుటం పురుషోత్తం రావు పటేల్ ప్రత్యేక పూజలు చేసి ఆ స్వామి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ తన పర్యటన సందర్భంగా తన పట్ల ప్రత్యేక అభిమానాలు చూసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మున్నూరుకాపు కార్యవర్గానికి, కీసరగుట్ట ఆలయ దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ తాటకం నాగరాజుశర్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు, సంఘం మండల అధ్యక్షులు చిందం మహేందర్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, ఎం.రమేష్ పటేల్, తోట నరేష్, ఉప్పు సత్యనారాయణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త లక్ష్మీ నరసింహయ్య,, పోతంశెట్టి వివేక్ తదితరులు పాల్గొన్నారు. పోతంశెట్టి వివేక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పుటం పురుషోత్తం రావు... ఇదిలా ఉండగా ప్రముఖ సోషల్ వెల్ఫేర్ పోతంశెట్టి వెంకటేశ్వరరావు తనయుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి వివేక్ కు పురుషోత్తం రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ పురుషోత్తం రావు ఆశీస్సులు పొందారు. అనంతరం వివేక్ కు పలువురు బంధువులు పుట్టినరోజు విషెస్ తెలిపారు.

## మౌలిక సదుపాయాలపై మంత్రి వివేక్ సీరియస్



**మందమర్రి, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలతో నేరుగా కలిసి వార్డు నెం. 23కు చెందిన బురుదగూడెం కాలనీలోని సమస్యలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల లేమి, అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేయడంతో మంత్రి నిస్సందేహంగా స్పందించారు. రోడ్లు చిద్రాలతో ఉన్నాయి. డ్రైనేజీలు మూసుకుపోయి మురుగునీరు నిలుస్తోంది. తాగునీరు సరఫరాలో అంతరాయం. కాలనీ పరిశుభ్రత అస్తవ్యస్తంగా ఉందన్న విన్నపాలను మంత్రి గౌరవంగా విన్నారు. అనంతరం అధికారులను వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వైరల్ ఫీవర్ల ప్రమాదం పొంచి ఉంది. పరిశుభ్రత పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. డ్రైనేజీలు క్లియర్ చేయించాలని, ప్రజారోగ్యం విషయంలో ఏమాత్రం అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధ్యతలను విస్మరించే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలని హెచ్చరించారు. "ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం. ప్రజలతో సంబంధం ఉన్న ప్రతి బాధ్యతను అధికారులెవ్వరు తేలికగా తీసుకోరాదు," అని మంత్రి ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. మార్నింగ్ వాక్ ముగిసే సమయానికి కాలనీలో సమస్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## విద్యలో విలువలకు సోషలిజమే మార్గం




**కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక స్పృహ, విలువలతో కూడిన విద్యను సాధించాలంటే సోషలిజమే సరైన మార్గమని అఖిలభారత విద్యా పరిరక్షణ కమిటీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పట్నాయక్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో రెండవ రోజు కొనసాగిన పి.డి.ఎస్.యు శిక్షణ తరగతుల్లో "జాతీయత - దేశభక్తి", "మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర", "నిర్మాణం - పని విధానం" అంశాలపై పాఠాలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రైవేటు, కార్పొరేట్ చేతుల్లోకి నెట్టేస్తున్నాయని, భావి పౌరులను అశాస్త్రీయ దిశలో తీసుకెళు_న్నాయన్న ఆందోళన వ్యక్తమైంది. మోడీ ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు విధానాలతో విద్యార్థుల్లో మూఢత్వ భావాలను నింపుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## యువత స్వయం సమృద్ధి – దేశానికి దిశ





- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే యువతే, దేశ భవిష్యత్తుకి ఆధారం

దేశం ఎంత అభివృద్ధి చెందాలో నిర్ణయించే శక్తి యువతలో ఉంటుంది. వారికి సరైన మార్గనిర్దేశం, మద్దతు లభిస్తే ం ఆత్మనిర్భరతతోపాటు దేశాభివృద్ధికి దారితీయగలరు. కేవలం ఉద్యోగాల కోసం వేచి ఉండే స్థానంలో ఉండకుండా, ఉద్యోగాలు సృష్టించే శక్తిగా యువత ఎదగాలి. స్వంతంగా పరిశ్రమలు ప్రారంభించడం, స్టార్టప్‌ల దిశగా అడుగులు వేయడం, వ్యవసాయోపాధి రంగాలలో మద్దతుగా నిలబడడం%ొ% ఇవన్నీ దేశ ఆర్థికవ్యవస్థను గణనీయంగా బలోపేతం చేస్తాయి. యువత తాము అభివృద్ధి చెందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించగలగడం వల్ల, అది సమాజంలో సానుకూల మార్పుకు నాంది అవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న స్టార్ట్‌అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు యువతను ఆదుకునే హేతుబద్ధమైన వేదికలుగా మారాయి. వీటి ద్వారా యువతకు అవగాహన పెరిగేలా, శిక్షణ అందేలా మారుతోంది. ఈ అవకాశాలను పట్టుకోవడమే కాకుండా, వాటి ద్వారా సమాజానికి ఉపకరించేలా అభివృద్ధిని కొనసాగించాలి. స్వయం సమృద్ధి ఒక్క వ్యక్తి గమ్యమే కాదు దేశ అభివృద్ధికి పునాది. యువత లక్ష్యసాధనలో దృఢంగా నిలబడితే, నేటి యువశక్తి రేపటి భారత దేశశక్తిగా మారుతుంది. అలా యువత ప్రతి అడుగూ దేశాభివృద్ధికి నూతన దారులు సృష్టించగలదు. యువత కలలతో ముందుకు సాగాలి, దేశం నూతన శిఖరాలను అధిరోహించాలి. యువతకు మార్గం చూపించడం, ప్రేరణ కలిగించడం సమాజ బాధ్యత. దేశాభివృద్ధికి పట్టుదల, ప్రతిభ, పటుత్వం కల యువతే మార్గదర్శకులు కావాలి.



వ్యాసకర్త
అక్కి వంశీ గౌడ్,
న్యాయ విద్యార్థి



## విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ..

- శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ కు ఘన సత్కారం...



**కీసర, జూలై 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ రామలింగేశ్వర స్వామి కీసర మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కీసర మండల సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కీసర మండల కాపు సంఘం సొంత భవనాన్ని ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆహ్వానించ దగ్గ పరిణామమని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం తరుపున బీద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడాన్ని స్వాగతించారు. మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు, సంఘంకీసర మండల అధ్యక్షులు చిందం మహేందర్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, ఎం.రమేష్ పటేల్, తోట నరేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు అన్నదాన సత్రానికి వెయ్యి గజాల స్థలం తో పాటు, భవన నిర్మాణానికి నిధులను ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించాల్సిందిగా రాష్ట్ర అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లక్ష్మీ కాంతయ్య, ఏనుగు వెంకటేశ్వర్లు, రాచమల్ల లక్ష్మయ్య, గంధం వెంకటేశ్వర్లు, ఆకుల భాస్కర్, దేగల కృష్ణ, కృష్ణ ప్రసాద్, పోతంశెట్టి వివేక్ మరియు మండల కార్యవర్గము కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థులకు పుటం పురుషోత్తం రావు పటేల్, బుద్ధి శ్రీనివాస్ మరియు కార్యవర్గం చేతుల మీదుగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది.

## గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్లో 18 బస్తీల సంక్షేమ సంఘం బోనాల ఉత్సవ కమిటీ సమావేశం

- హాజరైన సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావు, అధికారులు...




**ఫిల్మ్ నగర్, జూలై 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావు ఆధ్వర్యం లో బోనాల పండుగ ఉత్సవాల కమిటీ సభ్యుల సమావేశం గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ నెల 20 న ఆదివారం జరిగే బస్తీలు స్వామి వివేకానంద్ నగర్, జైల్సింగ్ నగర్, భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ పద్మాలయ, బీజేఆర్ నగర్, ఎంఆర్సీ కాలనీ, 22 న దీనదయాళ్ నగర్, వినాయక్ నగర్, దుర్గాభవాని నగర్, గౌతమ్ నగర్, శివాజీ నగర్, 27న బాలిరెడ్డి నగర్, బసవతారక్ నగర్, ఆగస్టు 3 న బాబు నాయుడు నగర్, ఆగస్ట్ 10 న అంబేద్కర్ నగర్ రోడ్ నంబర్ 46 లో బోనాలు ఉత్సవాలు జరుపుటకు కమిటీ సభ్యులు తీర్మానించారనీ మామిడి నరసింహారావు తెలిపారు. బోనాలు ఉత్సవాలకు వీధి దీపాలు, మంచి నీటి సౌకర్యం, సానిటేషన్, పోలీస్ బందోబస్త్ సావకార్యాలు కలిపించుటకు ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచనల మేరకు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ మరియు పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడానికి కమిటీ నిర్ణయించిందని ఆయన తెలిపారు. కమిటీలు బోనాలు ప్రశాంతంగా జరుగుటకు కృషి చేయాలని ఫిల్మ్ నగర్ 18 బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి నర్సింగరావు సూచించారు. ఈ సమావేశంలో ఆకుల రాజు, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాటూరి రమేశ్, ఎల్లయ్య, ఘని, పద్మ, ధనమ్మ, శ్యామ్, శ్రీనివాస్, అశోక్ వివిధ బస్తీల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాంపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి గౌడ బిడ్డ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలి" అని ఆకాంక్షించారు. విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో గౌడ కులస్తులు ముందుకు సాగాలని తల్లిని ప్రార్థించామన్నారు. పవిత్రతతో నిర్వహించే బోనాల పండుగలో ప్రతి గౌడ కుటుంబం భాగస్వామిగా ఉండాలని, భవిష్యత్ తరాలకు పోచమ్మ తల్లి భక్తిని అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, రాంపూర్ గౌడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్లలో వెలుగు నింపిన రేకుర్తి ఆసుపత్రి



కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

"సర్వేంద్రియానం నయనం ప్రధానం" అనే సూక్తికి అనుగుణంగా, కంటి చూపు కోల్పోయిన పేదవారికి వెలుగు చూపిస్తూ లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి మరోసారి సేవా దృక్పథాన్ని చాటింది. రామగుండం ప్రాంతానికి చెందిన 24 మంది పేదులకు ఉచిత క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు నిర్వహించి, తిరిగి వారి స్వస్థలాలకు పంపించారు. అత్యాధునిక పరికరాలు, అనుభవం కలిగిన వైద్య బృందంతో ఈ సేవలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. లయన్ చిదుర సురేష్, ఆసుపత్రి వైస్ చైర్మన్‌గా ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. కంటి చూపు కోల్పోయినవారికి తిరిగి వెలుగు చూపిన ఈ సేవా కార్యక్రమం పట్ల గ్రామస్థాయి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి తరఫున ఉచిత రవాణా, ఆహార వసతులతో పాటు శస్త్రచికిత్స అనంతరం పేషెంట్లను సురక్షితంగా తిరిగి పంపించడం, సేవా తత్వాన్ని ప్రతిబింబిస్తోంది. పేదల జీవితాల్లో వెలుగు నింపే ఈ కార్యక్రమం మరెన్నో ఆశలకూ మార్గం చూపుతోంది.

# మోదీ కానుకగా రేపు సిరిసిల్లలో సైకిళ్ల పంపిణీ



సిరిసిల్ల, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందజేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. జూలై 15న సిరిసిల్ల జిల్లాలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల సైకిళ్ల పంపిణీ లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే కరీంనగర్ నియోజకవర్గంలో 5 వేల సైకిళ్లు పంపిణీ కాగా, ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో 5 వేలకుపైగా విద్యార్థులకు అందించనున్నారు. సీఎస్సార్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన ఈ సైకిళ్లను నేరుగా టెన్త్ విద్యార్థులకు అందించేందుకు కలెక్టర్లకు అప్పగించారు. రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు ఇది మోదీ కానుకగా నిలవనుంది.

# తీన్మార్ మల్లన్న పై దాడి హేయమైన చర్య...



హైదరాబాద్, జూలై 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):

గతంలో కెసిఆర్, కేటీఆర్, కవిత ఎన్నోసార్లు తెలంగాణ యాస భాషలో పలువురిని రకరకాల మాటలతో తిట్టడం జరిగింది. తెలంగాణ ఉద్యమం నుండి ఆంధ్ర, తెలంగాణ రాజకీయ నాయకులను ఎన్నో రకాలుగా ఇష్టం వచ్చినట్లు తిట్టిన కవిత ఈరోజు తీన్మార్ మల్లన్న మాటకు దాడి చేయించడం సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మణికొండ వెంకటేశ్వరరావు, మంగళారపు లక్ష్మణ్ లు విమర్శించారు. దాడులు చేయడం సమంజసం కాదని తెలంగాణ రాజకీయ సంస్కృతి విరుద్ధమని వారు హెచ్చరించారు, ఒకవేళ మల్లన్న పొరపాటు మాట్లాడి ఉంటే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొనే అవకాశం ఉన్నప్పటికీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం క్రిమినల్ చర్యలో భాగమని వారు పేర్కొన్నారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది కూడా బీసీలను భయపెట్టేయడం రాజకీయంగా అనగదొక్కడంలో భాగమేనని వారు అభిప్రాయపడ్డారు.

# శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణ్ దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్...



సికింద్రాబాద్,జూలై 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు ఘన స్వాగతం గవర్నర్ కు హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘన స్వాగతం పలికారు.గవర్నర్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, దేవాదాయ శాఖ కమిషనర్, శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు శంభుల శ్రీకాంత్ గౌడ్, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వైభవంగా పోచమ్మతల్లి భోనాల జాతర



కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో పోచమ్మతల్లి భోనాల జాతర అట్టహాసంగా జరిగింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పు చప్పుల్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు ఘనంగా సాగింది. నెత్తిన బోనం ఎత్తి, అమ్మవారికి మొక్కులు చెల్లించిన సునీల్ రావు, భక్తులతో కలిసి పోచమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగత్ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో భోనాలు ఎత్తారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తరఫున సునీల్ రావును శాలువాతో సత్కరించి, భోనాల పండుగకు అందించిన సౌకర్యాలపై కృతజ్ఞతలు తెలిపారు. పోచమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక జీవనశైలికి ప్రతిరూపంగా భోనాల పండుగ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షులు రవీందర్, నాయకులు తోట వెంకట రాములు, కర్ర సత్తయ్య, అంజనేయులు, ఉపెందర్, వెంకటరావు, రాజ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రజనీశ్రీ సాహిత్య పురస్కారం మురళీమోహన్‌కు



కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

"కవిత్వం భావం, భాష, భావోద్వేగాల మేళవింపుగా సమాజాన్ని ప్రభావితం చేస్తుంది" అని మాజీ ప్రధాన ఎన్నికల అధికారి సి. పార్థసారథి అన్నారు. శనివారం రవీంద్రభారతి మినీ హాల్లో జాతీయ సాహిత్య పరిషత్ -కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారం -2025 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మల్లారెడ్డి మురళీమోహన్ రచించిన నిశాచరుడి దివాస్వప్నం కవితా సంపుటికి ?11,000 నగదు బహుమతి, శాలువా, మెమెంటోతో పురస్కారం అందజేశారు. మురళీమోహన్ రచనలో తాత్వికత, ప్రకృతితో మానవ అనుబంధం, సామాజిక చైతన్యం ప్రతిఫలించాయని పార్థసారథి ప్రశంసించారు. పురస్కార ప్రదాత జి.వి. శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ, కళా, సాహిత్య రంగాల్లో కృషిచేసిన తన తండ్రి రజనీశ్రీ పేరుతో ఈ పురస్కారాన్ని అందజేస్తున్నామని తెలిపారు. సభలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, మామిడి హరికృష్ణ, పొన్నం రవిచంద్ర, వడ్లూరి ఆంజనేయరాజు, డా. గంద్ర లక్ష్మణరావు, డా. రఘు, అన్నవరం దేవేందర్, ఆర్‌డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై గుంజపడుగు హరిప్రసాద్ ఆగ్రహం



కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా స్పందించింది. మహిళా సమాజాన్ని కించపరిచేలా మాట్లాడిన తీన్మార్ మల్లన్నకు శాసనమండలిలో కొనసాగే నైతిక హక్కు లేదని రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు 'మహిళలపై గౌరవం లేకుండా మాట్లాడే వ్యక్తి బీసీలకు న్యాయం చేయలేడు. తక్షణమే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలకు క్షమాపణ చెప్పకపోతే నాలుక కోసం ఉద్యమం చేస్తాం," అని హెచ్చరించారు. కవిత అభిమానులు, జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు మల్లన్న కార్యాలయం వద్ద నిరసనకు వెళ్లగా, ఆయన గన్‌మెన్లు కాల్పులు జరిపిన ఘటనను తీవ్రంగా ఖండించారు. 'నిరసనకు వచ్చినవారు బీసీ బిడ్డలే. వారిపై దాడి చేయడం అంటే బీసీ సమాజాన్ని కించపరచడమే. ఇది కేవలం కవితక్క విషయం కాదుయావత్ మహిళా సమాజాన్ని అవమానించే చర్య," అని హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న గతంలోనూ పలువురు ప్రజాప్రతినిధులపై అసభ్య వ్యాఖ్యలు చేసిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. "బీసీ ఉద్యమాన్ని పక్కదారి పట్టించేందుకు దురుద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఇవి. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల గురించి మాట్లాడే హక్కు మల్లన్న ప్రశ్నించలేరు," అని మండిపడ్డారు.

# ఆవోప ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక విహార యాత్ర





కరీంనగర్, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో ఆదివారం విహార యాత్ర నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం నేతృత్వంలో వైశ్య భవన్ నుండి బస్సులో బయలుదేరిన సభ్యులు, కుటుంబాలతో కలిసి పలు ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శించారు. మొదట మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, అనంతరం సమ్మక్క -సారలమ్మ దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చివరగా రామప్ప ఆలయాన్ని సందర్శించి అక్కడి శిల్పకళా వైభవాన్ని ఆస్వాదించారు. యాత్ర అంతా ఉల్లాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు కొత్త ప్రకాశ్, వి.రవీందర్, పి.వి.రామకృష్ణ, ఎల్.చంద్రశేఖర్, బండ శివకుమార్, ఎ.రాజేందర్, పట్టణ అధ్యక్షులు నలుమచు సుదర్శనం, ప్రోగ్రామ్ ఇంచార్జ్ మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రముఖ రెజ్లర్ కోట్ల పాపయ్య అంత్యక్రియలు

- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, ...
- పలువురు సంతాపం...



అంబర్పేట్, జూలై 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

అలనాటి ప్రముఖ రెజ్లర్ కోట్ల పాపయ్య (90) ఆకస్మిక మృతి చెందారు. కాచిగూడ లోని సీసీ సీసీ షరఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కోట్ల పాపయ్య మృతి తో ఆయన పార్థివ దేహాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్, వారాల చంద్రశేఖర్ పటేల్, కుత్బుల్లాపూర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వారాల వినోద్ కుమార్ పటేల్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, చెంగలి చంద్రమోహన్, ఉప్పు సత్యనారాయణ, కోట శంకర్ తో పాటు పలువురు ప్రముఖులు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల పాపయ్య యువకునిగా ఉన్నప్పుడు రెజ్లర్ విభాగంలో జాతీయస్థాయిలో రాణించారని అన్నారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కోట్ల పాపయ్య రెజ్లర్ గా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం అంబర్పేటకే గర్వకారణం అని ఎమ్మెల్యే కాలేరు అన్నారు. ఇదిలా ఉండగా ఆదివారం అంబర్పేట్ డిడి కాలనీ లోని మోహిన్ చెరువు స్మశాన వాటికలో కోట్ల పాపయ్య అంత్యక్రియలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో అంబర్పేట వాసులు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు అశోక్ కుమార్ వెంకటేష్, శివకుమార్, సంతోష్ కుమార్, కిరణ్ కుమార్, కోట్ల రాము సురేందర్, రంగరౌతు శివ శంకర్, ప్రేమ్ కుమార్, కె.వి యాదగిరి పాల్గొని నివాళులర్పించారు.

# గృహహింస కేసు విచారణలో యువకుడి మృతి

- మహిళ పీఎస్ పై కేసు నమోదు




**చొప్పదండి, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండికు చెందిన కదారి శ్రవణ్ కుమార్ (34) గృహహింస కేసు విచారణలో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందాడు. కరీంనగర్ రూరల్ MRO కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రవణ్, కరీంనగర్ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న నీలిమతో వివాహం జరిగింది. గత మే నెలలో నీలిమ, భర్త శ్రవణ్‌తో పాటు అత్తమామలు, అక్కపై గృహహింస, వరకట్న వేధింపుల కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా స్టేషన్‌కు పిలవగా, జూలై 7న పురుగుల మందు తాగి సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ జూలై 13న మృతి చెందాడు. మృతుడి తండ్రి కదారి నర్సింగము ఫిర్యాదు మేరకు, భార్య నీలిమ, ఆమె తల్లి, మధ్యవర్తులు, మహిళా స్టేషన్ సీఐ శ్రీలతపై చొప్పదండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

# శిశు మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"శిశు మందిర్ తల్లి లాంటిది మేము చెట్టు కొమ్మల చిగురుస్తున్నాము" అంటూ జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997%- 98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ అనుభూతులను పంచుకున్నారు. ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాఠశాల గురువుల బోధన వల్ల తమ జీవితంలో స్థిరత, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరిగిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకంటే ఎక్కువగా పాఠశాలపై ప్రేమతో, తమ పిల్లలను కూడా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ ఆవాల రాజా రెడ్డి, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, వీరప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగు



**మంథని, జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేత్రదానంపై అపోహలు వీడి, మరణానంతరం నేత్రాలను దానం చేయాలని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రజలకు పిలుపునిచ్చారు. గోదావరిఖని కేసీఆర్ కాలనీకి చెందిన తాళ్ళపెల్లి హన్మంతు ఈ నెల 3న మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఆదివారం హన్మంతు నివాసంలో నేత్రదాత సంస్మరణ సభను నిర్వహించారు. కే.ఎస్. వాసు, తాడబోయిన రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మృతునికి మౌనంగా నివాళులు అర్పించారు. నేత్రదానం, అవయవ, దేహదానంపై అవగాహన కల్పిస్తూ, కుటుంబ సభ్యుల సాహసాన్ని ప్రశంసించారు. మృతుని భార్య రాజేంద్రమ్మ, కూతురు రాగిణి, అల్లుడు భాస్కర్కు అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి మెడికల్ సూపరింటెండెంట్ సబితా, అడ్వకేట్ బొల్లెన శ్రీధర్, జేఎన్టీయూ ప్రొఫెసర్ కుమార్, ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లు

- విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి,జూలై 13( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుని 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిస్తే అది చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు మీరు అర్థంపర్థం లేని మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సమచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుంటే బిఆర్ నాయకులు దయ్యాలు వేదాలు వర్ణిస్తున్నట్టు ఉందన్నారు.కెసిఆర్ మీ కూతురు కవిత చెప్పారు మా పార్టీలో దయ్యాలు ఉన్నాయని చెప్పారని, ఆ దయ్యాలను వెలగొట్టు తల్లి మీ పార్టీలో ఆ దయ్యాలు పోతే ఈ రాష్ట్రం బాగుపడుతుందన్నారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని..తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని తర్వాత కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితుని ముఖ్యమంత్రి చేయలేదని మండిపడ్డారు.కెసిఆర్ క్యాబినెట్లో ఉప ముఖ్యమంత్రి ఉంటే తీసివేయడం జరిగిందని, బీసీ మంత్రి ఈటెల రాజేందర్ ని తీసివేయడం జరిగిందని.. మహబూబ్ అలీ హోం మంత్రిగా ఉంటే గేటు దగ్గర కూడా రానీయకుండా బయటకు పంపేయడం జరిగిందన్నారు. నీచమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని,మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు జడ్పిటిసి లకు ఎంపీటీసీ లకు సర్పంచులకు అందరికీ సమచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందన్నారు.మీ బీఆర్ఎస్ పార్టీలో మంత్రులకు సీఎంను కలవడానికి అవకాశం లేకుండే,మా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు కూడా సీఎంను కలవడం జరుగుతుందన్నారు. మా స్థానిక ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డిని,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను ఎన్నోసార్లు కలవడం జరిగిందన్నారు. గతంలో మీ మంత్రులు సీఎంను కలవడానికి అపాయింట్మెంట్ దక్కాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,మా ప్రభుత్వం వచ్చాక గడిలో ఉన్న దాని ప్రజా భవన్ గా చేయడం జరిగిందన్నారు.గత మీ ప్రభుత్వంలో గొర్లు బర్లు అంటూ కులాలను విడదీసే విధంగా చేశారని,ఎంతో కష్టపడి చదువుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కూడా మీరు ఆయనను అవమానపరిచారన్నారు. మీరు ఎన్నోసార్లు బీసీలను ఎస్సీలను ఎస్టీలను మైనార్టీలను అవమానపరిచారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని కులాలకు న్యాయం చేసే విధంగా అన్ని కులాలకు లబ్ధి పొందే విధంగా న్యాయం జరగాలని మా నాయకుడు రాహుల్ గాంధీ గకాశి నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. అప్పుడే మా రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందని అన్ని కులాలకు న్యాయం చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పడం జరిగిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, బి కృష్ణ, మాజీ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి, శరవంద,ఎల్ఐసి కృష్ణ, ఎస్.కె షఫీ,ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, డాక్టర్ లతీఫ్, ఎన్ ఎస్ యు ఐ అస్లాం, ఇర్ఫాన్, వసీం, మన్సూర్ ఆలీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్



- మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి,జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.మందమర్రి పట్టణంలోని 23వ వార్డు బురదగూడెంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం వార్డులో పర్యటించి కాలనీల్లో నెలకొన్నసమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.చెన్నూరు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. పట్టణంలో వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి పారిశుద్ధం మెరుగు పరచాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా బురదగూడెం వాసులు వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారు ల తీరు పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాలనీలో సమస్యలు వెంటనే పరిష్కరించి మౌళిక వసతులు కల్పించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున కాలనీలలో పారిశుద్ధం మెరుగు పరచాలని అధికారులకు సూచించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు పనులను సకాలంలో పూర్తి చేయాలని లేకుంటే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, ఉపేందర్ గౌడ్,కదారి జీవన్,గజ్జల లక్ష్మణ్, మంకు రమేష్,దుర్గం ప్రభాకర్,మంద తిరుమల్ రెడ్డి,ఎండి జమీల్, సుకూర్, పైడి మల్ల నర్సింగ్,ఉదయ్, రాయబారపు కిరణ్, రమేష్,తిరుపతి,సంతోష్, విజయ్,గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందేలా ప్రతిష్ట చర్యలు

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
- రైతులకు అందుబాటులో యూరియా ఇతర పార్టీలేజర్స్...
- జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు..
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**పాపన్నపేట,జూలై 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని రైతులకు ఎరువులు సకాలంలో అందేలా ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు ఆదివారం పాపన్నపేట మండలం లక్ష్మీనగర్, గ్రామంలోని ప్రవళిక ఫర్టిలైజర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు యూరియా కాంప్లెక్స్ ఎరువుల నిల్వ అమ్మకాలు ఈపాస్ యంత్రంలో నమోదు వివరాలు దుకాణం గోదాంలోని ఎరువులు పురుగుమందుల నిల్వలను పరిశీలించారు ప్రస్తుతం యూరియా కాంప్లెక్స్ ఎరువులు పొటాష్ అందుబాటులో ఉన్నట్లు యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయడం జరుగుతుందన్నారు జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు మండలంలోని వివిధ గ్రామాలను ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో, లక్ష్మీ నగర్ తాజా మాజీ సర్పంచ్ అనురాధ ఏడుకొండలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## భారతీయుల కోసం భారీ ఆఫర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..!

### 48 శాతం తగ్గింపుతో చౌవకా..



భారతీయుల కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ భారతదేశంలోని తన వినియోగదారులకు సబ్‌స్క్రిప్షన్ ఫీజులను గణనీయంగా తగ్గించిందని నివేదికలు సూచిస్తున్నాయి. సోసిలా మీడియా ప్లాట్‌ఫామ్ 48 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. దాని పోర్టల్‌లోని ఆప్డేట్ ప్రకారం.. మొబైల్ యాప్ వినియోగదారులకు ప్రీమియం ఖాతా సబ్‌స్క్రిప్షన్ ఫీజును దాదాపు 48 శాతం తగ్గించారు. ఈ డిస్కౌంట్ నెలవారీగా ఖర్చును రూ.900 నుండి రూ.470కి తగ్గించింది. అదనంగా వెబ్ ఖాతాలకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఫీజు దాదాపు 34 శాతం తగ్గింది, రూ.650 నుండి రూ.427కి మారింది. ప్రీమియం, ప్రీమియం-ప్లస్ సేవల సబ్‌స్క్రైబర్లు వారి పేరు లేదా ID పక్కన చెక్‌మార్క్‌ను అందుకుంటారు. యాప్ స్టోర్‌లు విధించే అదనపు రుసుముల కారణంగా మొబైల్ యాప్ సబ్‌స్క్రిప్షన్ ధర రూ.470 ఎక్కువగా ఉందని గమనించబడింది. ప్రాథమిక సబ్‌స్క్రైబర్‌ల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుములో 30 శాతం తగ్గింపు కూడా ఉంది, ఇది రూ.243.75 నుండి రూ.170కి తగ్గించబడింది. ప్రాథమిక ఖాతాదారులు పోస్ట్‌లను సవరించడానికి, పొడవైన పోస్ట్‌లను వ్రాయడానికి, నేపథ్య వీడియో ప్లేబ్యాక్‌ను ప్రారంభించడానికి, వీడియోలను డౌన్‌లోడ్ చేయడానికి అనుమతించే లక్షణాలను ఆనందిస్తారు. ప్రాథమిక ఖాతాలకు వార్షిక చందా రుసుము దాదాపు 34 శాతం తగ్గింది. గతంలో రూ.2,590.48గా ఉన్న దీని ధర ఇప్పుడు రూ.1,700గా ఉంది. ఎక్స్ ఖాతాలకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పుడు వెబ్ వినియోగదారులకు 26 శాతం తక్కువ రేటుతో రూ.2,570కి అందుబాటులో ఉంది. గతంలో ఇది రూ.3,470గా ఉండేది. ప్రీమియం ప్లస్ ఖాతాలు ఉన్న వినియోగదారులు ప్రకటన రహిత అనుభవాన్ని, కథనాలను వ్రాయగల సామర్థ్యాన్ని Grok 4తో SuperGrok ను ఆస్వాదించవచ్చు. చివరగా, ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ మొబైల్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 3,000గా ఉంది.

## లైనప్ నుంచి పల్సర్ చీ-150ని తొలగిస్తున్న బజాజ్.. అసలు కారణం అదేనా..?

ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ బజాజ్ కంపెనీ తన లైనప్ నుంచి పల్సర్ N 150ని తొలగించాలని నిర్ణయించింది. ఈ బైక్ ఇప్పుడు కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా కనిపించడం లేదు. దీన్ని బట్టి ఈ మోడల్‌ను తొలగించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. పల్సర్ N 150 సెప్టెంబర్ 2023లో కంపెనీ లాంచ్ చేసింది. ఈ మోడల్‌ను ఇంత తక్కువ సమయంలో నిలిపివేయడాన్ని బట్టి అమ్మకాలు అంతబాగా లేవని సూచిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. సమాచారం మేరకు.. ఈ ఏడాది మేలో పల్సర్ క్లాసిక్, ఎన్ 150 బైక్స్ 15,937 యూనిట్లు అమ్ముడయ్యాయి. గతేడాది ఇదే సమయంలో 29,386 యూనిట్లు విక్రయమయ్యాయి. అలాంటి పరిస్థితిలో పేలవమైన అమ్మకాల నేపథ్యంలో కంపెనీ పల్సర్ ఎన్150ని అమ్మకాలను నిలిపివేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.రాబోయే రోజుల్లో కంపెనీ పల్సర్ 150 క్లాసిక్ అమ్మకాలను నిలిపివేయవచ్చునే ప్రచారం జరుగుతున్నది. కంపెనీ



ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇక ఇంజిన్ గురించి మాట్లాడుకుంటే బజాజ్ పల్సర్ N150లో 149.68సీసీ సింగిల్ సిలిండర్ ఎయిర్ కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ఇది 14.3 బీహెచ్‌పీ పవర్, 13.5 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 5 స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. దాంతో ఏ వాతావరణంలోనైనా ఇంజిన్ సమర్థవంతంగా పని చేస్తుంది. రైడర్ భద్రత కోసం, ఈ బైక్‌లో సింగిల్ ఛానల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఇచ్చారు. ఫ్రంట్‌లో డిస్క్ బ్రేక్, రియర్‌లో భాగంలో డ్రమ్ బ్రేక్స్ ఉంటాయి. ఇది మాత్రమే కాకుండా బైక్‌లో 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ అందించారు. ఈ బైక్‌లో పూర్తి డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటుంది. మైలేజ్, స్పీడ్, బ్యాటరీ, ఇతర సమాచారాన్ని చూసుకోవచ్చు. బజాజ్ పల్సర్ N 150 ప్రారంభ ధర రూ.1.38లక్షలు (ఎక్స్-షోరూమ్) కాగా.. త్వరలోనే కంపెనీ దీనికి అప్‌డేటెడ్ వెర్షన్‌ను తీసుకురానున్నట్లు తెలుస్తున్నది.

## ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్..!

ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది. ఈ పేజీలో వీడియోలు అన్ని




వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి.యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ తదితర కొత్త టూల్స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.

## ఇంగ్లండ్ ఓపెనర్ హాలీవుడ్ యాక్టర్‌ని మించిపోయాడుగా..

### గట్టిగా ఇచ్చి పడేసిన గిల్

లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌ల్లో ఇరు జట్లు 387 పరుగులు చేయడంతో మ్యాచ్ ఆదివారం ఆట రసవత్తరంగా మారనుంది. అయితే మూడో రోజు ఆట చివరలో మైదానంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆట ముగిసే సమయానికి భారత ఆటగాళ్లు, ఇంగ్లండ్ ఓపెనర్లు మధ్య మాటల తూటాలు పేలాయి. మూడో రోజు ఆఖరి ఓవర్లో జస్‌ప్రీత్ బూమ్రా బౌలింగ్ చేస్తున్న సమయంలో, ఇంగ్లండ్ ఓపెనర్లు జాక్ క్రాలీ , బెన్ డకెట్ మ్యాచ్‌ని నిలిపేయాలన్న ఉద్దేశంతో పదే పదే అంతరాయం కలిగించారు. బూమ్రా రన్నప్ మొదలైన వెంటనే స్టాన్స్ మార్చడం, చిన్న గాయాన్ని చూపిస్తూ ఫిజియోలను పిలవడం మొదలుపెట్టారు. దీంతో భారత ఆటగాళ్లకు కోపం వచ్చి, వారిపట్ల ధీటుగా స్పందించారు.ఇంగ్లండ్




ఆటతీరు చూసి తీవ్ర అసహనానికి గురైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జాక్ క్రాలీతో నేరుగా వాగ్వాదానికి దిగాడు. కొన్ని బూతు పదాలు కూడా వాడినట్టు వీడియోల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో మహ్మద్ సిరాజ్ కూడా మాటలతో కౌంటర్ చేశాడు. ఇతర భారత ఆటగాళ్లు చప్పట్లు కొడుతూ జాక్ క్రాలీ చుట్టూ చేరారు. క్రాలీ మాత్రం కూల్‌గా తన పని చేసుకుంటూ బూమ్రా ఓవర్‌ను పూర్తి చేశాడు. ఆ వెంటనే అంపైర్లు ఆటను నిలిపేశారు, కానీ మైదానంలో చోటు చేసుకున్న ఉద్రిక్తతలు నెట్టింట మాత్రం వైరల్ అయ్యాయి. గిల్ .. కోహ్లీ వారసత్వాన్ని నిజంగా అందుకున్నాడు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఇష్యూపై ఇంగ్లండ్ బౌలింగ్ కన్సల్టెంట్ టిమ్ సౌథీ మాట్లాడుతూ.. గిల్ కూడా కండరాల నొప్పి అంటూ సమయం వృథా చేశాడు అని అన్నాడు. మైదానంలో మసాజ్ చేయించుకున్నాడు. అప్పుడు అతనిపై మేము ఎలాంటి ఫిర్యాదు చేయలేదు కదా. మరి మా మీద ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారో తెలియడం లేదు అంటూ సౌథీ అన్నారు. కాగా, భారత జట్టు రెండో రోజు 145/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆరంభించి 387 పరుగులకే ఆలౌటైంది. అదే స్కోరుతో ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ ముగియడంతో, మ్యాచ్ ఇప్పుడు ఇంట్రెస్టింగ్‌గా మారింది. మ్యాచ్ ఫలితం ఎలా ఉంటుందనేది నాలుగో రోజు మొదటి సెషన్‌పై ఆధారపడి ఉంటుంది.భారత బౌలర్లు ఇంగ్లండ్‌ను త్వరగా ఆలౌట్ చేస్తే గెలుపు దిశగా అడుగులు వేస్తారు. లేదంటే మ్యాచ్ డ్రా అయ్యే అవకాశం ఉంది.

## గిల్, సారా మధ్య పోలికలు ఇవే.. ఆ ఐదింటిలో టాప్ ప్లేస్ ఎవరిదో తెలుసా..?

లండన్‌లో యువరాజ్ సింగ్ పార్టీలో కనిపించినప్పటి నుంచి శుభ్‌మాన్ గిల్, సారా టెండూల్కర్ వార్తల్లో ఉంటున్నారు. క్యాన్సర్ ఫౌండేషన్ 'యూవీకాన్' కోసం నిర్వహించిన విందులో వీరిద్దరి కొన్ని ఫొటోలు, వీడియోలు కూడా తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీరిద్దరి గురించి సోషల్ మీడియాలో ప్రకంపనలు మొదలయ్యాయి. అయితే, ఇద్దరి మధ్య రిలేషన్‌షిప్‌లో నిజం ఎంతో తెలియాల్సి ఉంది. ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే, వీరికి సంబంధించిన 5 కీలక విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**శుభ్మన్ గిల్, సారా టెండూల్కర్ గురించి 5 వాస్తవాలు..**

శుభమన్ గిల్, సారా టెండూల్కర్‌లకు సంబంధించిన ఈ 5 వాస్తవాలు వారి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇందులో గిల్, సారా వయస్సు, వృత్తి, విద్య, ఇద్దరి ఎత్తుతోపాటు సంపదకు



సంబంధించిన వివరాలు పూర్తిగా తెలుసుకుందాం..

1. ముందుగా వయస్సు గురించి మాట్లాడుకుందాం. శుభ్‌మాన్ గిల్ సారా టెండూల్కర్ కంటే 2 సంవత్సరాలు చిన్నవాడు. శుభ్‌మాన్ గిల్ వయసు 25 సంవత్సరాలు కాగా, సారా టెండూల్కర్ వయసు 27 సంవత్సరాలు.
2. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే సారా టెండూల్కర్, శుభ్‌మాన్ గిల్ ఏం చేస్తారు? ప్రపంచానికి శుభ్‌మాన్ గిల్ గురించి తెలుసు. అతను ఒక క్రికెటర్. టీమిండియా కెప్టెన్ కూడా. ఇక సారా టెండూల్కర్ గురించి మాట్లాడుకుంటే, మోడల్‌గా ఉండటమే కాకుండా, ఆమె తన తండ్రి సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తుంది.
3. సారా టెండూల్కర్, శుభ్‌మాన్ గిల్ విద్యలో చాలా తేడా ఉంది. గిల్ కేవలం 10వ తరగతి మాత్రమే చేశాడు. అలాగే, సారా టెండూల్కర్ క్లినికల్, పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్ కోర్సులో ఎంఏ చేసింది.
4. శుభ్‌మాన్ గిల్ ఎత్తు 6 అడుగులు, సారా టెండూల్కర్ ఎత్తు 5 అడుగులు 4 అంగుళాలు. ఇది కాకుండా, ఇద్దరి నికర విలువ మధ్య చాలా అంతరం ఉంది.
5. శుభ్‌మాన్ గిల్ నెట్ వర్త్ సారా టెండూల్కర్ కంటే దాదాపు రూ.75 కోట్లు ఎక్కువ. శుభ్‌మాన్ గిల్ నికర విలువ రూ.76.5 కోట్లు కాగా, సారా టెండూల్కర్ నికర విలువ రూ.1 కోటి.

# స్పోర్ట్స్

## ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఇంగ్లండ్‌దే గెలుపు..

### తెలుగమ్మాయికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్



ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15), హర్లీన్ డియోల్(4) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగగా.. రీచా ఘోష్(24), రాధా యాదవ్(14 )ల పోరాటంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది టీమిండియా.